లెనిన్‌కు నివాళి


లెనిన్‌ చిత్రపటానికి నివాళి అర్పిస్తున్న సీపీఐ నేతలు

మన్సూరాబాద్‌: ప్రపంచ విప్లవ చరిత్రలో చిరస్థాయిగా నిలిచిన మహా నాయకుడు, సోవియట్‌ యూనియన్‌ వ్యవస్థాపకుడు లెనిన్‌ జయంతిని సీపీఐ హయత్‌నగర్‌ మండల శాఖ ఆధ్వర్యంలో హయత్‌నగర్‌లో నిర్వహించారు. సీపీఐ మండల కార్యదర్శి శేషరాజుపల్లి శ్రీదేవి, సహాయ కార్యదర్శి అరుణ్‌కుమార్‌గౌడ్‌తో పలువురు నేతలు లెనిన్‌ చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళి అర్పించారు. ఈ కార్యక్రమంలో నాయకులు సామిడి వంశీవర్ధన్‌రెడ్డి, కొప్పుల సరిత, రాములు, కొండే రాజు, మమత, ముత్తయ్య పాల్గొన్నారు.

కొత్తపేటలో 'గావ్‌చలో బస్తీచలో'


స్వచ్ఛభారత్‌ నిర్వహిస్తున్న బీజేపీ నాయకులు

నాగోలు: బీజేపీ సీనియర్‌ నాయకులు బొల్గం యష్పాల్‌ గౌడ్‌ ఆధ్వర్యంలో మంగళవారం కొత్తపేట విలేజ్‌లో నిర్వహించిన గావ్‌చలో బస్తీచలో కార్యక్రమంలో భాగంగా ప్రసన్నాంజనేయ స్వామి ఆలయంలో స్వచ్ఛభారత్‌ కార్యక్రమం నిర్వహించారు. అనంతరం కొత్తపేట విలేజ్‌ లో ర్యాలీగా వెళ్లి పార్టీ జెండాను ఎగరవేశారు. ఈ సందర్భంగా బీజేపీ సీనియర్‌ నాయకులనై గొల్లపల్లి భాస్కర్‌ గౌడ్‌, రాజేందర్‌, ముఖేష్‌ గౌడ్‌ను సన్మానించారు. ఈ కార్యక్రమంలో గీతారెడ్డి, రాధిక, భాస్కర్‌ రాజేందర్‌, భద్రి, అశోక్‌,సత్యనారాయణ పాల్గొన్నారు.

వీడ్కోలు


మల్లేష్‌ను సన్మానిస్తున్న ఎంఈఓ రామారావు

నాగోలు: ఉపాధ్యాయులకు బదిలీలు తప్పవని ఉప్పల్‌ విద్యాశాఖాధికారి రామారావు అన్నారు. నాగోలు డివిజన్‌ పరిధి జైపురికాలనీ ప్రాథమిక పాఠశాలలో పని చేసి డిప్యూటేషన్‌ పై విధులు నిర్వహిస్తున్న రాసాల మల్లేష్‌ పరస్పర బదిలీల్లో భాగంగా నాగర్‌ కర్నూలు జిల్లాకు వెళ్తున్న సందర్భంగా ప్రధానోపాధ్యాయులు బత్తుల శ్రీనివాస్‌ రెడ్డి ఆధ్వర్యంలో మంగళవారం వీడ్కోలు సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రామారావు మాట్లాడుతూ.. ఉపాధ్యాయులు ఎక్కడ పనిచేసిన విద్యార్థులకు చేయూతను అందించాలని సూచించారు.

ముగిసిన శ్రీరామ నవమి ఉత్సవాలు

చంచల్‌గూడ: కుర్మగూడ డివిజన్‌ ఉప్పరిగూడ రామాలయంలో శ్రీరామభక్త సమాజం వారి ఆధ్వర్యంలో గత 15 రోజులుగా జరుగుతున్న సీతారాముల కల్యాణ మహోత్సవాలు సోమవారం రాత్రి ముగిసాయి. ఉత్సవాల్లో భాగంగా 16వ రోజు పండుగ నిర్వహించారు. మాదన్నపేటకు చెందిన వీరాంజనేయ భజన బృందం ఆధ్వర్యంలో భజన కొనసాగింది. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు నిరంజన్‌ యాదవ్‌, పెరిక శ్రీనివాస్‌, ధన్‌రాజ్‌యాదవ్‌, యాట ప్రమోద్‌, వీరాంజనేయ భజన బృందం సభ్యులు తంగెళ్ల సుధీర్‌, అరవింద్‌, శ్రీనాథ్‌, సన్నీ, అయ్యప్ప పాల్గొన్నారు.

ఇంటర్‌ ఫలితాల్లో సర్కారు విద్యార్థుల సత్తా


జి.సుష్మిత ఎంపీసీ
985


శివాత్మిక ఎంపీసీ
451


జైబున్నీసా బైపీసీ
430

చంచల్‌గూడ: ఇంటర్మీడియేట్‌ ఫలితాల్లో చంచల్‌గూడ ప్రభుత్వ జూనియర్‌ కాలేజీకి చెందిన విద్యార్థులు సత్తా చాటారు. ఎంపీసీ ఇంటర్‌లో కుర్మగూడ డివిజన్‌ దరాబ్‌జంగ్‌ కాలనీకి చెందిన షేక్‌ అబ్దుల్‌ సిద్దీఖీ 911 మార్కులు సాధించాడు. సిద్దీఖీ తండ్రి వెల్డింగ్‌ పనులు చేస్తుంటాడు. ఎంపీసీ మొదటి సంవత్సరం చదువుతున్న సయ్యద్‌ ఫయాజుద్దీన్‌ 448 మార్కులతో 95 శాతం ఉత్తీర్ణత సాధించాడు. ఆఫీసు అసిస్టెంట్‌ గ్రూప్‌లో మొదటి సంవత్సరం చదువుతున్న మరియం బేగం 94.2 శాతం మార్కులు సాధించగా రెండో సంవత్సరం పూర్తి చేసిన సంతోష్‌నగర్‌కు చెందిన అయేషా సిద్దీఖీ 90 శాతం మార్కులు సాధించింది. బైపీసీ మొదటి సంవత్సరం చదువుతున్న బుష్రా టస్కీన్‌ 94.3 శాతం మార్కులు సాధించగా, ఈసీటీ మొదటి సంవత్సరంలో మహ్మద్‌ జునైద్‌ 94 శాతం మార్కులు సాధించాడు.

మలక్‌పేట విద్యార్థులు..

సైదాబాద్‌: ఇంటర్‌ ఫలితాల్లో మలక్‌పేట ప్రభుత్వ జూనియర్‌ కళాశాల విద్యార్థులు ప్రతిభ చాటారని ప్రిన్సిపాల్‌ బి.అరుణ తెలిపారు. గతేడాది కన్నా మెరుగైన ఫలితాలు సాధించాలరన్నారు. కళాశాల చరిత్రలో తొలిసారిగా సైన్స్‌ విభాగం నుంచి ఎంపీసీ ద్వితీయ సంవత్సరం ఆంగ్ల భాష విద్యార్థిని జి.సుష్మిత 985 మార్కులు సాధించగా సీఈసీలో సెకండ్‌ ఇయర్‌ విద్యార్థిని కె.శృతి 958 మార్కులు సాధించినట్లు తెలిపారు. ఎంపీసీ మొదటి సంవత్సర విద్యార్థిని శివాత్మిక 451 మార్కులు, బైపీసీ జైబున్నీసా 430 మార్కులు సాధించారన్నారు.

మలక్‌పేట విద్యార్థులు..


షేక్‌ అబ్దుల్‌ సిద్దీఖీ (911)


ఫయాజుద్దీన్‌ (448)


అయేషా సిద్దీఖీ

సైదాబాద్‌: ఇంటర్‌ ఫలితాల్లో మలక్‌పేట ప్రభుత్వ జూనియర్‌ కళాశాల విద్యార్థులు ప్రతిభ చాటారని ప్రిన్సిపాల్‌ బి.అరుణ తెలిపారు. గతేడాది కన్నా మెరుగైన ఫలితాలు సాధించాలరన్నారు. కళాశాల చరిత్రలో తొలిసారిగా సైన్స్‌ విభాగం నుంచి ఎంపీసీ ద్వితీయ సంవత్సరం ఆంగ్ల భాష విద్యార్థిని జి.సుష్మిత 985 మార్కులు సాధించగా సీఈసీలో సెకండ్‌ ఇయర్‌ విద్యార్థిని కె.శృతి 958 మార్కులు సాధించినట్లు తెలిపారు. ఎంపీసీ మొదటి సంవత్సర విద్యార్థిని శివాత్మిక 451 మార్కులు, బైపీసీ జైబున్నీసా 430 మార్కులు సాధించారన్నారు.

యోగాతో సంపూర్ణ ఆరోగ్యం


మహిళలతో కలిసి యోగాసనాలు వేస్తున్న అస్మా అంజుమ్‌

చంపాపేట: నిరంతరం యోగాతో సంపూర్ణ ఆరోగ్యవంతులుగా ఉండవచ్చని చంపాపేట యునానీ వైద్యశాల మెడికల్‌ అఫీసర్‌ డాక్టర్‌ అస్మా అంజుమ్‌ అన్నారు. మంగళవారం పోషణ్‌ అభ్యాన్‌ కార్యక్రమంలో భాగంగా స్థానిక యునానీ ఆసుపత్రి ఆవరణలో మహిళలకు యోగాపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ..యోగాతో బీపీ, షుగర్‌ వంటి వ్యాధులు అదుపులో ఉండటమే కాకుండా మానసిక ప్రశాంతత, చేసే వృత్తి, ఉద్యోగంపై ఏకాగ్రత, ఆత్మస్థైర్యం పెరిగి జీవితంలో రాణిస్తారన్నారు. అనంతరం ఆమె రక్తహీనత కలిగిన మహిళలు, గర్భిణులు తీసుకోవాల్సిన న్యూట్రిషన్‌ ఫుడ్‌, ఆహార అలవాట్లపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో యోగా మాస్టర్‌ భీమయ్య, సచిత, యునానీ ఫార్మాసిస్ట్‌ హేమరాణీ పాల్గొన్నారు.

ఎన్టీఆర్‌నగర్‌లో రాజ్యాంగ పరిరక్షణ యాత్ర


ప్రతిజ్ఞ చేస్తున్న కాంగ్రెస్‌ నాయకులు

దిల్‌సుఖ్‌నగర్‌: కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీ ప్రభుత్వం రాజ్యాంగాన్ని రాజ్యాంగ విలువలని కాల గర్భంలో కలిపే ప్రయత్నం చేస్తుందని, జైభీమ్‌ జై బాపూ జై సంవిధాన్‌ నినాదంతో కాంగ్రెస్‌ రాజ్యాంగాన్ని పరిరక్షిస్తుందని మహేశ్వరం నియోజకవర్గం సీనియర్‌ నాయకులు, టీపీసీసీ సభ్యులు దేప భాస్కర్‌రెడ్డి అన్నారు. మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్‌ పార్టీ ఇన్‌చార్జ్‌ కిచెన్న గారి లక్ష్మారెడ్డి గారి ఆధ్వర్యంలో రామకృష్ణ పురం డివిజన్‌ ఎన్టీఆర్‌నగర్‌లో మంగళవారం నిర్వహించిన జై బాపు, జై భీమ్‌ జై సంవిధాన్‌ ర్యాలీలో దేప భాస్కర్‌ రెడ్డి, కోఆర్డినేటర్‌ భార్గవ్‌ రాములు పాల్గొన్నారు. ఈ సందర్భంగా దేప భాస్కర్‌ రెడ్డి మాట్లాడుతూ ప్రజాస్వామ్యాన్ని రాజ్యాంగాన్ని అవహేళన చేస్తున్న మోదీ ప్రభుత్వం విధానాలను ప్రజలకు వివరించాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పున్న గణేష్‌ నేత, ఉపేందర్‌ రెడ్డి, మధుసూదన్‌ రావు, సురేష్‌ పాల్గొన్నారు.

సామాజిక సేవ మనందరి బాధ్యత


బస్‌ పాసులు అందజేసిన అనిల్‌ కుమార్‌

సైదాబాద్‌: నిరంతర ఉరుకుల పరుగుల జీవితంలోనూ సమయం కేటాయించి సామాజిక సేవ చేయడం మనందరి బాధ్యతగా గుర్తించాలని మానసిక వికాస కేంద్రం వ్యవస్థాపక కార్యదర్శి అనిల్‌కుమార్‌ అన్నారు. మంగళవారం ఐఎస్‌సదన్‌ డివిజన్‌ పరిధి సింగరేణి కాలనీలో ఆత్మీయ మానసిక వికాస కేంద్రం ఆధ్వర్యంలో మానసిక వికలాంగులకు ఉచిత బస్‌ పాస్‌లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రభుత్వం ద్వారా లభించే అన్ని రకాల పథకాలు మానసిక దివ్యాంగులకు అందేలా కృషి చేస్తున్నామన్నారు. మానసిక దివ్యాంగులు అభివృద్ధి పథంలో సాగేలా తమ సంస్థ పాటు పడుతుందని అన్నారు. కార్యక్రమంలో డిపో మేనేజర్‌ కృష్ణారెడ్డి, చంపాపేట డివిజన్‌ కార్పొరేటర్‌ వంగా మధుసూదన్‌రెడ్డి, సంస్థ కోఆర్డినేటర్‌ చంద్రశేఖర్‌, ప్రిన్సిపాల్‌ యాదలక్ష్మి పాల్గొన్నారు.

ఇంటర్‌లో నారాయణ విద్యార్థుల ప్రతిభ



సాక్షి, సిటీబ్యూరో: ఇంటర్మీడియట్‌ ఫలితాల్లో దిల్‌సుఖ్‌నగర్‌ నారాయణ కళాశాల డే డివిజన్‌ విద్యార్థులు అద్భుతమైన ప్రతిభ కనబరిచి 99.09 శాతం ఉత్తీర్ణతతో విజయ దుందుభి మోగించారని కళాశాల కోర్‌ డీన్‌ రాధాకృష్ణ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. జూనియర్‌ ఇంటర్‌ ఎంపీసీ విభాగంలో 470 మార్కులకు గాను 468 మార్కులు 18 మంది సాధించారని, 467 పైబడి మార్కులు 88 మంది, 465 మార్కులకు పైబడి 320 మంది విద్యార్థులు సాధించారని పేర్కొన్నారు. అలాగే జూనియర్‌ బైపీసీలో 440 మార్కులకు గాను 438 మార్కులు ఇద్దరు, 435 మార్కులకు పైగా 10 మంది సాధించారని తెలిపారు.

సీనియర్‌ ఇంటర్‌లో ఎంపీసీలో 1000 మార్కులకు గాను 995 ఒకరు, 993కు మార్కులకు పైగా 7గురు, 990 మార్కులకు పైన 57 మంది విద్యార్థులు సాధించారన్నారు. అలాగే బైపీసీలో 992 మార్కులతో ఒకరు, 990 మార్కులకు పైగా 8 మంది విద్యార్థులు సాధించారని ఆయన పేర్కొన్నారు. ఉత్తమ ప్రతిభ కనబర్చిన విద్యార్థులకు పూలబొకేలు అందించి అభినందించారు.

కార్యక్రమంలో ఆయా కళాశాలల ప్రిన్సిపాల్స్‌, సిబ్బంది పాల్గొన్నారు.

చెట్లను కాపాడుకుందాం

వనస్థలిపురం: ధరిత్రి దినోత్సవాన్ని పురస్కరించుకుని జాగృతి అభ్యుదయ సంఘం ఆధ్వర్యంలో మంగళవారం వేంకటేశ్వర కాలనీలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు.భూమి, చెట్లను కాపాడుకుందాం అంటూ ఇంటింటికి వెళ్లి అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ.. ప్లాస్టిక్‌ కవర్లకు బదులుగా బట్ట సంచులు, టిఫిన్‌ బాక్స్‌లు, ప్లాస్క్‌లనే వాడాలని ప్రతిజ్ఞ చేయించారు. ఒక్క చెట్టు వంద కూలర్లకు సమానమని, కరెంట్‌ బిల్లు భారం లేకుండా తరతరాలు అది మనల్ని కాపాడుతుందని నిర్వాహకులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జాగృతి అభ్యుదయ సంఘం చైర్మన్‌ భావన శ్రీనివాస్‌, ఇస్మాయిల్‌ గురూజీ, సంధ్యారాణి, కాలనీ అధ్యక్షుడు పి.కృష్ణ, శిరీష, నరేందర్‌ గురూజీ, రామలింగేశ్వర్‌రావు, లక్ష్మణ్‌, నారాయణరావు, శ్రీరాములు పాల్గొన్నారు.


అవగాహన కల్పిస్తున్న సంఘం ప్రతినిధులు

హిజ్రాల బైండోవర్‌

హయత్‌నగర్‌: రాత్రి సమయాల్లో రోడ్లపై నిలబడి అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడుతూ ఇతరులను ఇబ్బందులకు గురి చేస్తున్న ముగ్గురు హిజ్రాలను హయత్‌నగర్‌ పోలీసులు బైండోవర్‌ చేశారు. పోలీసుల కథనం ప్రకారం .. పెద్దఅంబర్‌పేట్‌ ఔటర్‌ రింగ్‌రోడ్డు వద్ద అన్న్యు హోటల్‌ సమీపంలో రోడ్డు పక్కన నిలబడి వసూళ్లకు పాల్పడుతున్నట్లు సమాచారం అందుకున్న పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని ముగ్గురిని అదుపులోకి తీసుకుని తహసీల్దార్‌ ఎదుట హాజరు పరుచగా మరోసారి ఇలాంటి వసూళ్లకు పాల్పడితే చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

విద్యార్థిని ఆత్మహత్య

నాగోలు: ఇంటర్‌లో ఫెయిల్‌ కావడంతో మనస్తాపంతో ఓ విద్యార్థిని ఆత్మహత్యకు పాల్పడిన ఘటన నాగోలు పోలీస్‌ స్టేషన్‌ పరిధిలో చోటు చేసుకుంది. పోలీసుల వివరాల ప్రకారం..తట్టి అన్నారం, వైఎస్‌ఆర్‌ కాలనీలో ఉండే సుక్కా అరుంధతి(17) కొత్తపేటలోని ఓ కాలేజీలో ఇంటర్మిడియేట్‌ మొదటి సంవత్సరం బైపీసీ చదువుతుంది. మంగళవారం వెలువడిన ఫలితాల్లో అరుంధతి వృక్ష శ్రాస్తంలో తప్పడంతో మధ్యాహ్నం ఇంటి పైకప్పుకు చీరతో ఉరివేసుకుని ఆత్మహత్య చేసుకుంది.

వ్యక్తి అదృశ్యం


మస్తాన్‌

హస్తినాపురం: ఇంట్లోనుంచి బయటకు వెళ్లిన ఓ వ్యక్తి అదృశ్యమైన ఘటన వనస్థలిపురం పోలీస్‌స్టేషన్‌ పరిధిలో చోటు చేసుకుంది. పోలీసుల వివరాల ప్రకారం.. చింతలకుంటలో నివాసముంటున్న షేక్‌ మస్తాన్‌ (50) ఈ నెల 7న ఉదయం ఇంట్లో నుంచి బయటికి వెళ్లి రాత్రైనా రాలేదు. ఆందోళనకు గురైన కుటుంబ సభ్యులు బంధువులు, స్నేహితులతో ఆరా తీసినా ఫలితం లేకపోవడంతో భార్య షేక్‌ సబీరా పోలీసులకు ఫిర్యాదు చేశారు.

కూరగాయల ధరలు

దిల్‌సుఖ్‌నగర్‌: సరూర్‌నగర్‌/వనస్థలిపురం రైతు బజార్‌లలో కూరగాయల ధరల వివరాలు టమాటా రూ.15, వంకాయ రూ.18, బెండ రూ.35, పచ్చిమిర్చి రూ.35, కాకరకాయ రూ.35, బీరకాయ రూ.55, కాలిఫ్లవర్‌ రూ.18, క్యాబేజీ రూ.09, క్యారెట్‌ రూ.21, దొండ రూ.23, ఆలుగడ్డ రూ.25, ఉల్లిగడ్డ రూ.16, గోకరకాయ రూ.35, దోసకాయ రూ.18, సొరకాయ రూ.09, పొట్లకాయ రూ.15, అరటికాయ రూ.09, చిక్కుడుకాయ రూ.55, చామగడ్డ రూ.35, మునగ రూ.23, కందగడ్డ రూ.85, బీట్‌రూట్‌ రూ.15, కీర రూ.25, బీన్స్‌ రూ.65, క్యాప్సికమ్‌ రూ.50.

ఈ ధరలు బుధవారం ఉదయం 9 గంటల వరకు వర్తిస్తాయి.

దశలవారీగా సమస్యలను పరిష్కరిస్తున్నాం


స్థానికులతో మాట్లాడుతున్న నర్సింహారెడ్డి

మన్సూరాబాద్‌: నిరంతరం ప్రజలతో మమేకమై దశలవారీగా సమస్యలన్నీ పరిష్కరిస్తున్నామని మన్సూరాబాద్‌ కార్పొరేటర్‌ కొప్పుల నర్సింహారెడ్డి అన్నారు. చిత్రసీమకాలనీలో మంగళవారం ఆయన పర్యటించి స్థానికులతో మాట్లాడారు. నాసిరకంగా ఉన్న మ్యాన్‌హోళ్ల మూతలతో ఇబ్బందులు ఏర్పడుతున్నాయని, కాలనీలో విద్యుత్‌ స్తంభాలు ఒరిగి ఉన్నాయని వాటిని మార్చి కొత్త ఏర్పాలు చేయాలని విద్యుత్‌ అధికారులను కోరారు. కాలనీలో ఎక్కడపడితే అక్కడ మట్టి కుప్పలు ఉన్నాయని, శానిటేషన్‌ సిబ్బంది వెంటనే వాటిని తరలించాలన్నారు. ఈ కార్యక్రమంలో జేజేరెడ్డి, రామ్‌గోపాల్‌, వెంకట్‌రెడ్డి, అశోక్‌, బాలరాజు, బిక్షపతి, రమణ, వెంకటేశ్వర్‌రావు, నాగేశ్వర్‌రావు, చంద్రశేఖర్‌రెడ్డి, మల్లికార్జునరెడ్డి పాల్గొన్నారు.

'జియోటాగ్‌ మగ్గాల పరిశీలన పేరుతో వేధింపులు'


శైలజా రామయ్యర్‌కు వినతిపత్రం ఇస్తున్న నేతలు

మన్సూరాబాద్‌: రాష్ట్ర వ్యాప్తంగా జియో-టాగ్‌ మగ్గాల పరిశీలన పేరుతో అధికారులు కార్మికులను వేధింపులకు గురి చేస్తున్నారని చేనేత కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షుడు వనం శాంతికుమార్‌ మండిపడ్డారు. రాష్ట్రంలోని చేనేత పరిశ్రమ, కార్మికుల సమస్యలను పరిష్కరించాలని రాష్ట్ర హ్యాండ్లూమ్‌ అండ్‌ టెక్స్‌టైల్‌ శాఖ కమిషనర్‌ శైలజా రామయ్యర్‌ను మంగళవారం కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రాష్ట్రంలో చేనేత పరిశ్రమ తీవ్రమైన సంక్షోభాన్ని ఎదుర్కొంటుందని, కార్మికులు ఉపాధి కోల్పోయి వలసబాట పడితే మరికొందరు ఆత్మహత్యలకు పాల్పడుతున్నారని ఆవేదన చెందారు. నేతన్న భీమా పథకాన్ని షరుతులు లేకుండా అమలు చేయాలని, చేనేత కార్మికులకు రెండు లక్షల వరకు ఉన్న రుణాలను మాఫీ చేయాలన్నారు. చేనేత పరిశ్రమ, కార్మికుల ఉపాధి సంక్షేమానికి చేనేత అభివృద్ధి బోర్డును ఏర్పాటు చేసి రూ.2 వేల కోట్ల బడ్జెట్‌ కేటాయించాలని డిమాండ్‌ చేశారు.




కూలిన భారీ చెట్టు

చైతన్యపురి: గడ్డిఅన్నారం డివిజన్‌ కమలానగర్‌ కాలనీలో ఓ భారీ రావిచెట్టు నేలకూలింది. మంగళవారం సాయంత్రం కురిసిన చిన్నపాటి వర్షానికే రోడ్డు నంబర్‌-5లో ఉన్న చాలా కాలం నాటి రావిచెట్టు కూలి సమీపంలోని ప్రహరీ కూలడమే కాక ఓ కారు స్వల్పంగా ధ్వంసమయ్యింది. సమాచారం అందుకున్న జీహెచ్‌ఎంసీ ఎన్‌డీఆర్‌ఎఫ్‌ సిబ్బంది రోడ్డుకు అడ్డంగా ఉన్న కూలిన చెట్టు కొమ్మలను తొలగించారు.

వ్యభిచార గృహంపై దాడి: పలువురి రిమాండ్‌

చైతన్యపురి: వ్యభిచార గృహంపై సరూర్‌నగర్‌ పోలీసులు మంగళవారం దాడిచేసి నలుగురిని అరెస్ట్‌ చేశారు. పోలీసుల వివరాల ప్రకారం.. సరూర్‌నగర్‌ హుడాకాలనీలో ఓ ఇంట్లో వ్యభిచారం నిర్వహిస్తున్నారని సమాచారం అందుకున్న సరూర్‌నగర్‌ పోలీసులు, ఎల్‌బీనగర్‌ ఏహెచ్‌టీయూ బృందం ఆ ఇంటిపై దాడి చేసి నిర్వాహకులు బొడ్డ ప్రకాష్‌ (30), దిందుగళ్ల సురేష్‌ (30)తో పాటు విటులను అదుపులోకి తీసుకుని రిమాండ్‌కు, ఓ యువతిని హోంకు తరలించారు.

చంపాపేట జేఎస్‌ఆర్‌ స్విమ్మింగ్‌పూల్‌లో చిన్నారుల సందడి




చిన్నారులకు రక్షణగా



జలకాలాటలలో...

సైదాబాద్‌: పాఠశాల, కళాశాలల వార్షిక పరీక్షలు అయిపోవడంతో అన్ని విద్యాసంస్థలకు వేసవి సెలవులు ప్రకటించారు. విద్యా సంవత్సరం మొత్తం చదువులు, పరీక్షలతో ఉక్కిరిబిక్కిరి అయిన చిన్నారులు సెలవులు మొదలవుతూనే సందడి చేయడానికి ఈత కొలనుల బాట పట్టారు. ఎన్నో రకాల ఆటలు ఉన్నప్పటికీ చిన్నారులకు జలకాలటలే పెద్ద ఆటవిడుపు. భగభగ మండుతున్న ఎండలకు ఈతకొలనుల్లో సందడే వారికి పెద్ద ఉపశమనం. కళ్లకు రక్షణగా అద్దాలు, తలకు ప్లాస్టిక్‌ కవర్లు పెట్టుకొని నీళ్లల్లో ఆటలతో మురిసిపోయే చిన్నారులతో స్విమ్మింగ్‌ పూల్స్‌ కళకళలాడుతున్నాయి. రంగు రంగుల ట్యూబ్‌లతో నీళ్లలో తేలియాడుతూ, ఒకరిపై ఒకరు నీరు పోసుకుంటూ చిన్నారులు ఈత కొలనుల్లో తమ సమయాన్ని ఉల్లాసంగా గడుపుతున్నారు. కొందరు పెద్దలు తమ చిన్నారులకు రక్షణగా, వారిలో ఉండే నీటి భయాన్ని పోగొట్టేందుకు వారూ ఈత కొలనుల్లో సేదతీరుతున్నారు.

ఘనంగా దేవాలయాల బ్రహ్మోత్సవాలు


అభిషేకం చేస్తున్న కార్పొరేటర్‌ పవన్‌కుమార్‌


పూజల్లో పాల్గొన్న కార్పొరేటర్‌ లచ్చిరెడ్డి

నాగోలు: కొత్తపేట డివిజన్‌ సత్యానగర్‌ కాలనీలోని హరిహర క్షేత్రదేవస్థాన వార్షిక బ్రహ్మోత్సవాల సందర్భంగా మంగళవారం ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అరుణ పారాయణం, శ్రీ చండీ సప్తశతీ హోమలు, శక్తి గాయత్రి, మంగళ దేవాతా హోమలు, ఉత్సవ మూర్తులకు విశేష పంచామృత మంగళ ద్రవ్యాభిషేకం, యాగ మండప దేవాతా హోమాలు శ్రీ శివపార్వతులు, శ్రీగోదా పద్మావతీ సమేత శ్రీ వేంకటేశ్వర స్వామి, శ్రీ వల్లీ దేవసేన సమేత శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి వార్లకు విశేష శాంతి కల్యాణ మహోత్సవాలు నిర్వహించారు. కొత్తపేట డివిజన్‌ కార్పొరేటర్‌ నాయికోటి పవన్‌కుమార్‌ పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.

లక్ష్మీనర్సింహాస్వామి దేవాలయంలో..

వనస్థలిపురం: బీఎన్‌రెడ్డినగర్‌ డివిజన్‌ పరిధి శ్రీకృష్ణదేవరాయనగర్‌ కాలనీలోని శ్రీ లక్ష్మీనర్సింహాస్వామి దేవాలయంలో ఆలయ వార్షిక బ్రహ్మోత్సవాలను ఘనంగా నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంగా మంగళవారం జరిగిన పూజల్లో కార్పొరేటర్‌ మొద్దు లచ్చిరెడ్డి పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్‌ సోమిరెడ్డి, వైస్‌ చైర్మన్‌ శ్రీధర్‌రావు, కార్యదర్శి జానకిరామారావు, కోశాధికారి శ్రీనివాస్‌రావు, నాయకులు రఘురాం నేత, శంకరయ్యగౌడ్‌, కృష్ణారావు, రమణ, రూప్‌లాల్‌, వెంకట్రావ్‌, మహిపాల్‌రెడ్డి, శ్రీనివాస్‌, పురుషోత్తంరెడ్డి, కాంతారావు, ప్రభాకర్‌, శ్రీధర్‌రెడ్డి పాల్గొన్నారు.